

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

సోమవారం 4 డిసెంబర్ 2023


## మానకొండూర్...

# హస్తగతం..!

- మండలంలో విజయోత్సవ సంబురాలు
- పదేండ్ల తర్వాత పాగ వేసిన కాంగ్రెస్ పార్టీ
- 31,743 ఓట్ల అధిక్యంతో కవ్వంపల్లి విజయం





## ప్రజా తీర్పు...

### అమర వీరుల ఫలితమే రాష్ట్ర సాధన  కంగ్టిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

# కాంగ్రెస్ గెలుపు...!



నారాయణ ఖేడ్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన మార్పు తమ ఓటు రూపంలో తీర్పు ఇచ్చారు. శాసన సభ ఎన్నికల్లో 64 సీట్లను కైవసం చేసుకుంది. నారాయణఖేడ్ లో కాంగ్రెస్ పార్టీ జెండాకే జై కొట్టారు. దీంతో మండల కేంద్రమైన కంగ్టిలో నాయకులు టపాలు కాలుస్తూ, స్వీట్లు సంబరాలు చేసుకున్నారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ పార్టీ అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పద్మ నిరంకుశ పాలనను...

# కూకటి వేళ్లతో పెకిలించిన రోహిత్

: కాంగ్రెస్ నేత జీవన్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అవినీతి నిరంకుశ పాలన సాగించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నిరంకుశ పాలనను 25 ఏళ్ల వయసున్న రోహిత్ కూకుటివేళ్లతో పెకిలించి వేశారని న్యాయవాది కాంగ్రెస్ నేత జీవన్ రావు అన్నారు కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ గెలుపు అనంతరం మెదక్ లోని న్యాయవాది కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్ కౌన్సిలర్ శేఖర్లతో కలిసి జీవన్రావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు టిఆర్ఎస్ నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పారన్నారు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, పదేళ్లపాటు మెదక్ నియోజకవర్గంలో అవినీతి నిరంకుశ పాలనను సాగించారన్నారు వారి నిరంకుశ పాలన తిరస్కరించిన ప్రజలు చారిత్రాత్మక విజయాన్ని కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్కు అందించారన్నారు ప్రజల ఆశలు ఆశయాల కనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన సాగిస్తామని తెలిపారు మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ నడిపిస్తామన్నారు మెదక్ మున్సిపాలిటీని మూడ మెదక్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో ముందు ఉంచుతామన్నారు మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసి త్వరలో చేపడుతామన్నారు ప్రజాస్వామ్యంలో డబ్బుతో గెలవాలనుకునే వారికి 2023 ఎన్నికలు బుద్ధి చెప్పాయన్నారు ఎన్నికల్లో చేసిన అన్ని వాగ్దానాలు తమ అభ్యర్థి రోహిత్ రావు నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు 30 సంవత్సరాల అనంతరం మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం శుభసూచకం అన్నారు ఎంతో ఆశతో ఆదరించిన మెదక్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మున్న తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్ ఎమ్మెల్యేగా...

# మాణిక్‌రావు ఘన విజయం

- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



ఝరాసంగం,మేజర్ న్యూస్: జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు శాసనసభ ఎన్నికల్లో మరోసారి ఘనవిజయం సాధించి తన సత్తా చాటుకున్నారు. ఆదివారం రుద్రారంలో శాసనసభ ఓట్ల లెక్కింపును చేపట్టగా ప్రతి రౌండ్ లోను మాణిక్ రావు సునాయాసంగా ఆదిక్యత సాధిస్తూ వచ్చారు. ఎమ్మెల్యే మాణిక్ రావుకు 97,205 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ కు 84, 415 ఓట్లు వచ్చాయి. ఇందులో ఎమ్మెల్యే మాణిక్ రావు 12790 ఓట్ల మెజార్టీతో మరోసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గం నుండి 23 మంది అభ్యర్థులు పోటీలో దిగగా బిజెపి అభ్యర్థి రాంచందర్, బీఎస్పీ అభ్యర్థి జంగం గోపికి కొంతమేర ఓట్లు రాగా మిగతా అభ్యర్థులకు నామమాత్రంగానే ఓట్లు వచ్చాయి. కాగా ఎమ్మెల్యేగా మాణిక్ రావు మరోసారి విజయం సాధించినట్లు సమాచారం తెలియడంతో మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. స్వీట్లు పంచుకొని టపాసులు కాలుస్తూ నాయకులు, కార్యకర్తలు మాణిక్ రావు పై ఉన్న అభిమానాన్ని చాటుతూ నినాదాలు చేశారు. కాగా వనం పల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు మాణిక్ రావు పై ఉన్న అభిమానంతో భాజా భజంతులతో ఆలయాల వద్దకు వెళ్లి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే దర్గాలపై దట్టీలు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇంకా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానుండడంతో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు కూడా సంబరాలు నిర్వహించారు.





# రాష్ట్ర చెప్పిందే నిజమైంది

## ఎగ్జిట్ పోల్... ఎగ్జాక్ట్ పోల్

## రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) అధినేత ఎర్రబెల్లి రజినీకాంత్




హైదరాబాద్, మేజర్ న్యూస్: రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) సంస్థ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేయడం లో, సర్వేలు నిర్వహించడంలో అత్యంత అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, విశ్వసనీయత కలిగిన సంస్థ. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో, 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, ఆ తర్వాత వచ్చిన దుబ్బాక, హుజూర్ నగర్, హుజూరాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రత్యక్షంగా పనిచేసి, సర్వేలు నిర్వహించి, అభ్యర్థుల విజయావకాశాలను ముందే స్పష్టంగా వెల్లడించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అనేక సర్వేలు నిర్వహించాం. లక్షల్లో శాంపిల్స్ సేకరించాం. వీటి ఆధారంగా అభ్యర్థుల విజయావకాశాలను ఎప్పటికప్పుడు అంచనా వేశామని తెలిపారు. దీని ఆధారంగా 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 56 స్థానాలకు 5 సీట్లు అటుఇటుగా, బీఆర్ఎస్ పార్టీకి 45 స్థానాలకు 5 సీట్లు అటుఇటుగా, బిజెపి కి 10 స్థానాలకు 2 సీట్లు అటుఇటుగా, ఎంఐఎం పార్టీకి 7 స్థానాలకు 7 స్థానాలని, ఇతరులకు 1 సీటు వస్తుందని చెప్పాం. చెప్పినట్లుగానే కాంగ్రెస్ పార్టీకి 61 స్థానాలకు పైగా, బీఆర్ఎస్ కు 40 స్థానాలు, బిజెపికి 8 స్థానాలు, ఎంఐఎంకు 7 స్థానాలు వచ్చాయి. ఇతరులలో సిపిఐకు ఒక స్థానం లభించిందన్నారు. ఎన్నికల ప్రజా తీర్పులో రాష్ట్ర సంస్థ ప్రజా నాడిని ఒడిసి పట్టిందని, అత్యంత శాస్త్రియతతో చెప్పిన అంకెలు అక్షరాల నిజమయ్యాయని, ఎన్నికల నిర్వహణలో, సర్వేలు జరపడంలో, వాటిని విశ్లేషించడంలో మా అనుభవం అత్యంత విశ్వసనీయమైందని నిరూపణ జరిగింది.



ఇందుకు మా ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ జరిగే ఎన్నికల్లోనూ మా సంస్థ పార్టీలకతీతంగా ప్రజల ఆకాంక్షలను, విశ్వాసాలను ప్రతిబింబించే విధంగా, ఫలితాలను అందిస్తుందని తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

## జూబ్లీహిల్స్ నుంచి మూడో సారి గెలుపొందిన మాగంటి

### 16490 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించిన మాగంటి గోపినాథ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎంఎల్ఏ మాగంటి గోపినాథ్ మరోసారి విజయం సాధించారు. జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గా బరిలో దిగిన మాగంటి గోపినాథ్ సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసిన అజారుద్దీన్ పై 16490 ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కి 80328 ఓట్లు రాగ, కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారు ద్దీన్ 63838 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి 25756 ఓట్లు, ఎంఐఎం అభ్యర్థి మహమ్మద్ ఫలాజుద్దీన్ కి 7829 ఓట్లు వచ్చాయి. మాగంటి మెజారిటీ 16,490–ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ లో 153 తగ్గింది. ఫైనల్ మెజారిటీ 16337 . వరుసగా మూడో సారి మాగంటి గోపి నాథ్ విజయం సాధించారు. మాగంటి విజయం తో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి మూడో స్థానం ఉన్నారు.

# బిజెపి రాష్ట్రంలో పటిష్ఠమైంది

● ఓట్ల శాతం పెరిగింది సీట్లు పెరిగాయి ● ఒక స్థానం నుండి 8 వరకు ఎదిగాం ● రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారం ఖాయం ● బీసీ ముఖ్యమంత్రి బిజెపితోనే సాధ్యం ● బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత పటిష్టమైందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్ స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఒకే సీటుతో పరిమితమైందని ఆ తదుపరి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నాలుగు పార్లమెంటు స్థానాలు గెలుపొందని తెలిపారు. ఆ తదుపరి జరిగిన దుబ్బాక, ఉప ఎన్నికలు హుజురాబాద్ ఉప ఎన్నికలు చరిత్ర సృష్టించేలా ఫలితాన్ని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం భారతీయ జనతా పార్టీ 49 డివిజన్ లో గెలుచుకొని చరిత్ర సృష్టించింది అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 8 స్థానాలు కైవసం చేసుకుని ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పోటీ చేసిన కామారెడ్డి నియోజకవర్గంలో కేసీఆర్ ను ఓడించి చరిత్ర సృష్టించింది అన్నారు. ఈ దఫా ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామనడం అది చారిత్రాత్మక ఘట్టమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని షేక్ షాజహాన్ స్పష్టం చేశారు.

## గోషామాల్ గడ్డ .... రాజాసింగ్ అడ్డ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బిజెపి అభ్యర్థి రాజాసింగ్ గెలుపుతో గోషామాల్ గడ్డ మరోసారి రాజాసింగ్ అడ్డగా నిరూపితమైందని గన్ ఫౌండ్రి కార్పోరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ విశ్వ అన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో మూడోసారి రాజాసింగ్ విజయం సాధించడంపై మహిళలు కార్పొరేటర్ ఆధ్వర్యంలో తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. స్వీట్లు పంచుకొని, బాణాసంచా కాలుస్తూ , విజయకేతనం చూపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ విజయంతో గోషామాల్ లో బిజెపి పార్టీకి తిరుగు లేదని బహిర్గతమైనదని తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ,ప్రధాని మోడీ నాయకత్వంలో పార్టీ పటిష్టతకు తాము మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రాజాసింగ్ విజయం కోసం రాత్ర ,పగలు తన వెంట తిరిగిన మహిళా కార్యకర్తలకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 3): అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జయక్రిష్ణను పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. మెట్లకుంట గ్రామం నుంచి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి 653 మెజారిటీ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ప్రతీ కార్యకర్త విజయమని, కార్యకర్తల క్రుషి ఫలితంగానే రేవంత్‌రెడ్డి గెలుపు సాధ్యపడిందన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ విజయోత్సవ ర్యాలీని కార్యకర్తలు, నాయకులు నిర్వహించారు. టపాసులు పేల్చుతూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంగోపాల్‌రెడ్డి, దశరథ్‌యావ్, హాజీబాబా, మల్లేశంనాయకుడు, రఘుపతిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబుమీయ, శ్యామయ్యయాదవ్, సావుకారి చిన్నసత్తయ్య, హన్మంతు, వెంకటయ్య, శివయాదవ్, వినోద్, బైరమ్ అశోక్ పాల్గొన్నారు.



## సీపీఎం పార్టీని ఆదరించి ఓట్లు వేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు

### సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) : గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటు వేసిన పార్టీ కార్యర్తలకు, ప్రజలకు ఆయన ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు.

# మెదక్ ఖిల్లా పై కాంగ్రెస్ జెండా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఉద్దండుల కిల్లా మెదక్ జిల్లా జిల్లాలో ప్రధానమైన ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగిరిరింది రాజకీయ రంగంలో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా కొనసాగిన రాజకీయ ఉద్ధండురాలు పద్మాదేవేందర్ రెడ్డి పై యువ కెరటం మైనంపల్లి రోహిత్ మొదటి ప్రయత్నంలోనే ఘన విజయం సాధించారు ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావ్ విజయం సాధించారు ఎన్నికల ప్రచారం మొదలైన నాటి నుండి హోరా హోరీగా సాగిన ప్రచారం కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని చేకూర్చింది ఎత్తుకు పైఎత్తుగా ఇరువురు ఉత్కంఠ పోరు సాగించారు నువ్వా నేనా అన్నట్టుగా సాగిన ప్రచారం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది గెలిచేది ఎవరని చెప్పలేనంతగా పోటీ కొనసాగింది ఎన్నికలు ముగిసినప్పటినుండి విజయంపై ఇరువురు ధీమాగా ఉన్నారు ఆదివారం ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు మొదటి రౌండ్ నుండి చివరి వరకు ఆధిక్యంలో ఉన్నారు ఉన్నారు ప్రతి రౌండ్లో స్వల్ప ఆదిత్యంతో కొనసాగుతూ వెళ్లారు రెండు మూడు రౌండ్లు మినహా ఏరౌండ్ లోను టిఆర్ఎస్ అభ్యర్థికి ఆదిత్యం రాలేదు చివరికి మైనంపల్లి రోహిత్ పదివేల ఒక 157 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.తండ్రి కొడుకుల చేతిలో ఓడిన పద్మ.తండ్రి కొడుకుల తో పోటీ ఎప్పుడు పద్మ కు కలిసి రాలేదు వారి ఇరువురితో ఎప్పుడు తలపడ్డ పద్మ ఓటమిని చవి చూసింది తెలంగాణ ఉద్యమంలో గెలిచి రాష్ట్ర సాధన కోసం రాజీనామా చేసిన క్రమంలో జరిగిన ఉప ఎన్నికల్లో రామాయంపేట బరిలో టిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మాదేవేందర్ రెడ్డి పోటీ చేశారు అప్పట్లో ఆమెపై మైనంపల్లి హనుమంతరావు పోటీ చేసి గెలుపొందారు తదనంతరం నియోజకవర్గ పునర్విభజనలో రామయంపేట్ మెదక్లో కలిసింది మెదక్లో మహాకూటమి అభ్యర్థిగా మైనంపల్లి హనుమంతరావు పోటీ చేయగా స్వతంత్ర అభ్యర్థిగా పద్మ దేవేందర్ రెడ్డి కూడా ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు మరో మారు మయినపల్లి హనుమంతరావు తనయుడు మైనంపల్లి రోహిత్ రావు మెదక్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే బిఆర్ఎస్ అభ్యర్థిగా పద్మాదేవేందర్ రెడ్డి పోటీ చేసి ఓటమి పాలయ్యారు మైనంపల్లి తండ్రి కొడుకులు పోటీలో ప్రతిసారి తండ్రి కొడుకులు ప్రత్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పై గెలుస్తూ వచ్చారు..

## దుబ్బాక ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్:దుబ్బాక నియోజక వర్గ శాసన సభ ఎన్నికలలో మొత్తం పందొమ్మిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది.దుబ్బాక మండలం దుబ్బాక మున్సిపాలిటీ 1నుండి5వ రౌండ్ వరకు ఉమ్మడి మిర్ దొడ్డి మండలం 6నుండి 8రౌండ్ల వరకు తోగుట మండలం 9నుండి 10రౌండ్ల వరకు దౌల్తా బాద్ మండలం 11నుండి 12రౌండ్లవరకు రయపో లు మండలం 13నుండి 14 రౌండ్ల వరకు చేగుంట నర్సింగ్ మండలాలు 15నుండి 19రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరిగింది.ఈ ఓట్ల లెక్కింపు లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి 97451ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి 24947ఓట్లు రాగా బి జె పి అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు కు 43744 ఓట్లు వచ్చాయి. బి జె పి పార్టీ అభ్యర్థి మాధవ నేని రఘునందన్ రావు పై బి ఆర్ ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి 53707 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# పేటలో శ్రీకాంతాచారి వర్ధంతి



పెద్ద శంకరంపేట్ సూర్య మేజర్ న్యూస్: తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో అమరుడైన శ్రీకాంత్ చారి వర్ధంతిని ఆదివారం పెద్ద శంకరంపేట లో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిది అన్నారు.. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు బాయికాడి నర్సింలు చారి.. ప్రధాన కార్యదర్శి కాజిపల్లి సంతోష్ కుమార్.. బాధ్యులు బాయికాడి రామన్న.. నాగరాజు చంద్రశేఖర్ చారి శ్రీనివాస్ చారి .. రాజు.. గిరి.. శ్రీనివాస్ నరేష్ అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘం బాధ్యులు పాల్గొన్నారు...

# పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు



పెద్ద శంకరంపేట్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా సంజీవరెడ్డి గెలుపొందడంతో పెద్ద శంకరంపేట లో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు... పెద్ద శంకరంపేట పట్టణంతో పాటు ఆయా గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద శంకరంపేటకు చేరుకొని పార్టీ కార్యాలయం నుండి భాజా భజంతులతో బాణాసంచా కాలుస్తూ పట్టణ పురవీధుల గుండా జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. పెద్ద శంకరంపేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. ఆర్ ఎన్ సంతోష్ కుమార్... దానం పల్లి నారా గౌడ్ ... దాచా సంగమేశ్వర్ ..మూసాపేట ఎంపీటీసీ రాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్ . జనార్దన్.. జైహింద్ రెడ్డి .. గంగారెడ్డి.. మల్గొండ చంద్రశేఖర్ ..గాండ్ల సంగమేశ్వర్.. ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్ చెరు గడ్డపై మూడోసారి ఎమ్మెల్యేగా గూడెం

**అభివృద్ధికి పట్టం కట్టిన నియోజవర్గ ప్రజలు**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపడితే పటాన్ చెరు నియోజవర్గం ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గూడెం మహిపాల్ రెడ్డి మూడోసారి విజయాన్ని సొంతం చేసుకున్నారు. పటాన్ చెరు నియోజవర్గం 2009లో ఏర్పడింది అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా నందీశ్వర్ గౌడ్ విజయాని సొంతం చేసుకున్నారు 2014 టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పటాన్ చెరు నియోజవర్గం నుంచి పోటీ చేసిన కూడా మహిపాల్ రెడ్డి విజయకేతన్ ఎకరావేశారు. 2018 ఎన్నికలలోనూ కూడా గోడ మహిపాల్ రెడ్డి భారీ విజయంతో గెలుపొందారు. 2023 ఎన్నికలలోనూ కూడా మహిపాల్ రెడ్డి విజయాన్ని సొంతం చేసుకున్నారు ముచ్చటగా మూడోసారి పటాన్ చెరు నియోజవర్గంలో తన సత్తా చాటాడు. గూడెం మహిపాల్ రెడ్డి 9 సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. నియోజవర్గ అభివృద్ధి తన ద్యేయంగా ముందుకు వెళుతూ నియోజవర్గ ప్రజల ఆదరణ అభిమానాలతో మూడోసారి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలపొందారు. నియోజకవర్గంలోని మొత్తం 23 రౌండ్లలో మొదటి రౌండు నుండి గూడెం మహిపాల్ మహిపాల్ రెడ్డికి మెజార్టీ వస్తూనే ఉంది మహిపాల్ రెడ్డికి మొత్తం 105166 ఓట్లు వచ్చాయి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ కు 97738 ఓట్లు పోలయ్యాయి గూడెం మహిపాల్ రెడ్డి 7428 మెజార్టీతో గెలుపొందారు.

# సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందుచేత.

- ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణ.
- జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో శాసన సభ ఎన్నికల సందర్భంగా హావేలి ఘనపూర్, వై పి ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ నందు గెలుపొందిన ఆయా నియోజక వర్గాల అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు ఆయా నియోజక వర్గాల ఆర్.ఓ లు అందచేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు.మెదక్ నియోజక వర్గం నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్. రోహిత్ రావు , నర్సాపూర్ నుండి బి.ఆర్.ఎస్. అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి రెడ్డి గెలుపొందారని కలెక్టర్ తెలిపారు.రెండు నియోజక వర్గాల కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో సంబంధిత ఆర్.ఓ.లు గెలుపొందిన అభ్యర్థులకు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాలు అందచేశారు.జిల్లాలో కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# నర్సాపూర్‌లో తగ్గని కారు జోరు

## సునీత లక్ష్మ రెడ్డి ఘన విజయం..



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి ఇచ్చినప్పటికీ నరసాపూర్ లో కారు జోరు తగ్గలేదు హోరాహోరీ పోరు సాగినప్పటికీ గులాబి పార్టీ గుబలించింది బి ఆర్ఎస్ అభ్యర్థి సునీత రెడ్డి ఘన విజయం సాధించారు ఆదివారం మెదక్ లోని వైపిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఎన్నికల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి పై సునీత రెడ్డి ఘన విజయం సాధించారు సునీత రెడ్డి గతంలో మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నర్సాపూర్ ప్రాతినిధ్యం వహించారు గత పది సంవత్సరాలుగా ఆ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మదన్ రెడ్డి గెలుసు వచ్చారు సునీత లక్ష్మారెడ్డి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా కొనసాగారు 2023లో నర్సాపూర్ బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు తన ప్రత్యర్థి గా ఆవుల రాజిరెడ్డి పోటీపడ్డారు నామినేషన్లు వేసిన నుండి ఇరువురి మధ్య పోటాపోటీ ప్రచారం సాగింది నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ప్రచారంలో నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు సునీత రెడ్డి వైపే మొగ్గు చూపారు మరోసారి ఆమెను నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు తొమ్మిది వేలపై చీలుకు లకు ఓట్లతో ఆమె విజయం సాధించారు గెలిచిన వెంటనే కౌంటింగ్ కేంద్రానికి వచ్చి సునీత లక్ష్మారెడ్డి గెలుపు పత్రాన్ని ఆర్వో చేతుల మీదుగా అందుకున్నారు.అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం.తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు అన్ని వర్గాల ప్రజలకు సేవలు చేస్తూ మరింత ఆదరణను పొందుతామని తెలిపారు.

# దొరల పాలన నుంచి విముక్తి కలిగింది

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు
- రవీందర్ గుప్తా నేత మహేందర్ రెడ్డి



తూప్రాన్. మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి ప్రజలు భారీ మెజారిటీని కట్టబెట్టడం తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లుగా కేసీఆర్ రూపంలో పట్టిన శని తొలగిపోతుందని, రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహేందర్ రెడ్డి, తూప్రాన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు రవీందర్ గుప్త మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్ రెడ్డి , నాగరాజు గౌడ్ లు. పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి పాలనపై ప్రజలు ఎంతగా వ్యతిరేకత ఉందో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. తమ పార్టీ ప్రజలకు మాటిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేసి మంచి జనరంజక పాలన అందిస్తుందని తెలిపారు. కేసీఆర్ తప్పుడు వాగ్దానాలు చేసి అధికారం చేపట్టారని, వారు పదేళ్ల కాలంలో చేసిన మోసాలు, పాపాలు వారిని కూల్చాయని చెప్పారు. కేసీఆర్ చేసిన మోసాలను గ్రహించిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో గెలిపించి అధికారం కట్టబెట్టారని తెలిపారు.

# తూప్రాన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడానికి స్పష్టమైన మెజారిటీ రావడంతో తూప్రాన్ పట్టణ కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి డ్యాన్సులు చేశారు. రేవంత్ రెడ్డి జిందాబాద్, బై బై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రాం విగ్రహాలను పూలమాలలు వేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాంతాల చేసిన శ్రీకాంతాచారి వర్ధంతి ని గుర్తు చేస్తూ శ్రీకాంతా చారి అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ సంబరాలలో పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు పల్లెర్ల రవీందర్ గుప్తా భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, కుమ్మరి బాలకృష్ణ,ఎంగలి, సత్యనారాయణ , నాగరాజు గౌడ్,దామోదర్ రెడ్డి, బాలేష్ గుప్త, ఉమర్,అనిల్ కుమార్, షరీఫ్, చెలిమెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఘన విజయం..!

- అసలైన తెలంగాణ నేడు ఆవిర్భవించింది
- డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: ప్రజల కోసం పనిచేసే.. దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అట్టడుగు వర్గాల ప్రజల ఆదరణ ఈసారి బలంగా మారిందని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రమైన చిన్నకోడూర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. అసలైన తెలంగాణ నేడు ఆవిర్భవించిందని ప్రజలు దొరల ప్రాణాలకు చమర గీతం పాడారన్నారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ఆది నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అట్టడుగు వర్గాల ప్రజలను చేరుకొని పార్టీకి ఎంతో ప్రజాదరణ వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అకాండ విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు దద్దరిల్లాయి. డిజె పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు



రేగోడు సూర్య- మేజర్ న్యూస్ :గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి-సిడబ్ల్యూ సి శాశ్వత కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ భారీ మెజార్టీ తో విజయం సాధించి ,రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు కాబోతున్న సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన రేగోడుతోపాటు మండలంలోని గ్రామాల్లో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి,ఒకరిని ఒకరు స్వీట్లు తినిపించుకొని విజయోత్సవ ర్యాలీ తీసి సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ , కోఆప్షన్ సభ్యులు చోటుమియా, పిఏసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి,శంకరప్ప,మాజీ సర్పంచ్ మన్నె విజయ భాస్కర్, మాజీ ఎంపిటిసి మన్నె నరేందర్,వార్డు సభ్యులు హరీష్, మిస్బావోద్దీన్,హామిదోద్దీన్,ఫాజిల్,తుల్జారం గౌడ్,శ్రీధర్ గుప్తా, చిద్రే కృష్ణ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్...హస్తగతం..!

మొదటిపేజీ తరువాయి...

బెజ్జంకి,సూర్యన్యూస్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గం'హస్త వశమైంది'ఆదివారం వెలువడిన ఫలితాల్లో సునయాసనంగా విజయం సాధించి జయకేతం ఎగురవేసింది.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమీప బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ పై సుమారు 31,743 ఓట్ల భారీ మేజారిటీతో విజయం సాధించారు.2009లో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికవ్వగా 2014,2018 జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రసమయి బాలకిషన్ రెండు దపాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సుమారు పదేండ్ల అనంతరం మానకొండూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాగ వేయడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సహన్ని నింపింది.దీంతో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్,సీపీఐ నాయకులు అనందోత్సహాలు చేసుకున్నారు.అనంతరం పార్టీ కార్యాలయం నుండి ప్రధాన రోడ్ల గుండా భారీగా ర్యాలీ నిర్వహిస్తూ.బాణసంచాలు,టపాసులు కాల్చుతూ విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.

### మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..

మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించడంపై మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు.

**ప్రజా విజయం...**

ఉత్కంఠ భరితంగా సాగిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో విజయం ప్రజల విజయమని.కాంగ్రెస్ పార్టీని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞుడనై ఉంటాను.

-- కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# గ్రాన్యూల్స్ 'సిల్డెనాఫిల్'కు ఏఎన్డీఏ ఆమోదం

హైదరాబాద్, 3 డిసెంబర్ 2023: పెద్ద వారిలోని అధిక రక్తపోటు (పల్మనరీ ఆర్టరీ హైపర్‌టెన్షన్),వ్యాయామ సామర్థ్యం పెరుగుదల చికిత్సకు ఉపయోగించే 'సిల్డెనాఫిల్' ఓరల్ సస్పెన్షన్ కు యూఎస్ ఫుడ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్ డీ ఏ) తన సంక్షిప్త కొత్త డ్రగ్ అప్లికేషన్ (ఏ ఎన్ డీ ఏ) ఆమోదించినట్లు గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సిల్డెనాఫిల్ 10 ఎంజీ/ఎంఎల్ కలదు. ఇది రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ (ఆర్ఎల్డీ), రెవాటియో ఫర్ ఓరల్ సస్పెన్షన్ ఇది 10ఎంజీ/ఎంఎల్,వయాట్రీస్ స్పెషాలిటీ ఎల్ఎల్సీ బయో ఈక్వివలెంట్, చికిత్సాపరంగా సమానం. ప్రపంచ ఆరోగ్య సంస్థదీనిని పల్మనరీ ఆర్టరీ హైపర్‌టెన్షన్ చికిత్స కోసం సూచించబడింది.గ్రాన్యూల్స్ ఇప్పుడు యూఎస్ ఎఫ్ డీ ఏ నుంచి మొత్తం 63 ఏఎన్డీఏ ఆమోదం కలిగి ఉంది. (61 ఫైనల్, 2తాత్కాలిక ఆమోదాలు). ఎంఏటీ సెప్టెంబర్ 2023, ఐక్యూవీఐఏ/ఐఎంఎస్ హెల్త్ ప్రకారం సిల్డెనాఫిల్ ఫర్ ఓరల్ సస్పెన్షన్ కోసం ప్రస్తుత వార్షిక యూఎస్ మార్కెట్ సుమారు 43 మిలియన్ల డాలర్లుగా ఉంది.గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి(బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్‌లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మేము కూడా ఉన్నాం. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి ఏడు తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఆరు భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో ఒకటి ఉంది. యూఎస్ ఎఫ్డీఏ,ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ, సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ,హలాల్ నుంచి రెగ్యులేటరీ ఆమోదాలను కలిగి ఉంది.సేఫ్ హార్బర్: ఈ డాక్యుమెంట్ విడుదల తేదీ నాటికి కంపెనీ కార్యకలాపాలపై సాధారణ నేపథ్య సమాచారాన్ని అందించడమే ఉద్దేశం. ఇక్కడ ఉన్న సమాచారం సాధారణ సమాచార ప్రయోజనాల కోసం, అంచనాల ఆధారంగా ఉంటుంది. పెట్టుబడిదారులు కంపెనీ షేర్లను సబ్‌స్క్రయిబ్ / కొనుగోలు చేయాలనే సిఫార్సుగా పరిగణించరాదు. కంపెనీ ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారంటీని ఇవ్వదు. ఇక్కడ ఉన్న ఏదైనా సమాచారం న్యాయమైన, లేదా కచ్చితత్వానికి సంబంధించి ఎటువంటి బాధ్యత లేదా బాధ్యతను అంగీకరించదు. ఈ విడుదలలో నిర్దిష్ట 'ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్మెంట్' ఉండవచ్చు. ఈ స్టేట్‌మెంట్‌లు అంచనాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి రిస్కులు, అనిశ్చితులకు లోబడి ఉంటాయి. ఇవి వాస్తవ ఫలితాలు ప్రకటనలకు భిన్నంగా ఉంటాయి. వాస్తవ ఫలితాలు మా అంచనాలకు భిన్నంగా ఉండడానికి కారణమయ్యే ముఖ్యమైన అంశాలు.. భారతదేశంలోని ఇతర సాధారణ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు, మా వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయగల సామర్థ్యం, మా పరిశోధన, అభివృద్ధి ప్రయత్నాలు,వృద్ధి, విస్తరణ ప్రణాళికలు సాంకేతిక మార్పులు, రూపాయి, ఇతర కరెన్సీల విలువ, భారతీయ, అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు, భారత, ప్రపంచ ఔషధ పరిశ్రమలకు వర్తించే చట్టాలు ల, నిబంధనలలో మార్పు, పెరుగుతున్న పోటీ, భారతదేశంలో లేదా మరేదైనా దేశంలో రాజకీయ పరిస్థితులలో మార్పులు, విదేశీ మార్పులు భారతదేశంలో మార్పిడి నియంత్రణ నిబంధనలు. ఏదైనా ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్‌మెంట్‌లను అప్‌డేట్ చేయడానికి లేదా సవరించడానికి కంపెనీకి లేదా దాని డైరెక్టర్‌లకు, అనుబంధ సంస్థలు లేదా ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత ఉండదు. పాఠకులు వారి స్వంత తీర్పును ఉపయోగించవచ్చు. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఏదైనా విషయంపై నిర్ణయం తీసుకునే ముందు వారి సొంత గణనలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఈ విడుదలలో ఏ భాగాన్ని పునరుత్పత్తి, కోట్ లేదా సర్క్యులేట్ చేయకూడదు.

# అభివృద్ధికి పట్టం కట్టిన ఎల్బీనగర్ ప్రజలు

- దేవిరెడ్డి గెలుపు ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధికి మలుపు
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమీకేం కావాలి, నేనేం చేయాలి అంటూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం పరితపించిన అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని గెలిపించిన ఎల్బీనగర్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధిని కోరుతు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి సంజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అభివృద్ధి ప్రదాతగా నిలిచిన ఎమ్మెల్యే దేవిరెడ్డిపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి గెలిపించారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం ఆరాటపడే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి నేతృత్వంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా సంజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు ఇచ్చిన అఖండ విజయాన్ని హర్షిస్తూ తెలంగాణ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ జంట నగరాలకు సంబంధించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ నాగులూరి సాయిబాబా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు మహిళ సోదరీమణులతో కలిసి పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీని నిర్వహించిడం జరిగింది. దారి పొడుగునా ప్రజలందరూ శ్రీ నాగులూరి సాయిబాబాను కలిసి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా శ్రీ నాగులూరి సాయిబాబా మాట్లాడుతూ జంట నగరాలలో కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో రాణించకపోవడం విచారకరమే అని, కాని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాస్వామ్యాన్ని కోరుకున్న వారి విజయంగా పేర్కొన్నారు. ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి ఆయన హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీకాంతాచారి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించ డంలో ముఖ్య భూమిక పోషించిన అమరుడు శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం డిమాండ్ చేశారు. అమరుడు శ్రీకాంతాచారి ఆశయాల సాధన లో భాగంగా రాబోయే ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాల కల్పించి నియామకాల ఆకాంక్షను నెరవేర్చాలన్నారు. తెలంగాణ ప్రజలు కోరిన విధంగా ప్రజాస్వామ్య పాలన సాగాలన్నారు. తెలంగాణ ప్రజలు ఆశించిన సుపరిపాలన రావాలని, ముఖ్యంగా కొత్తగా ఏర్పడేబోయే ప్రభుత్వం పేదల ప్రభుత్వం కావాలని ఈ సందర్భంగా జగన్నాదం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళి, రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు పట్నాల సావిత్రి పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావుకు శుభాకాంక్షలు

### తెలిపిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ సాధించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్‌లు రాసురి సునీత, సామల హేమ, కంది శైలజ.

## చిలకలగూడాలో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ హ్యాట్రిక్ సాధించడంతో చిలకలగూడా కట్టమైసమ్మ ఆలయం దగ్గర బిఆర్ఎస్ నాయకులు మిఠాయిలు పంచి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## సుధీర్ రెడ్డి గెలుపుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు

### తెలిపిన అందోజు సత్యం చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గెలుపుకు కృాఎషి చేసిన ప్రతి ఒక్కరికి హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యంజారి కృాఎతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో చేసిన అభివృాఎద్ధి తో పాటు ప్రజల మధ్య మమేకమై నా సుధీర్ రెడ్డికి ఓటమి లేదని ఎల్బీనగర్ ప్రజలు మరో మారు నిరూపించారని అన్నారు. ప్రభుత్వం అధికార పార్టీ అయినా ప్రతిపక్షమైన ఎల్బీనగర్లో అభివృాఎద్ధి ఆగదని ఆయన పేర్కొన్నారు. గత రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మొత్తం గెలువు పవనాలు వీస్తున్న ఎల్బీనగర్లో స్థానం దక్కించుకోలేకపోయిందని నేడు టిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డి గెలువుకు వ్యక్తి ముఖ్యమని నిరూపించి విపక్షాలకు సవాలు విసిరాలని ఆయన అన్నారు. విపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఎల్బీనగర్ ప్రజలు స్థానికులకే పట్టం కట్టడం గర్వించదగ్గ విషయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# జన సమితి సంబరాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నిరంకుశ, నియంత పాలన అంతంతో తెలంగాణ జన సమితి సంబరాలు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ విజయంతో కుటుంబ పాలనకు చరమగీతం పాడినట్లు అయిందని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి మద్దతు పలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జన సమితి కార్యకర్తలు నాయకులు సంబరాలు చేసుకున్నారు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ చిక్కడపల్లి ప్రాంతంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచాంగం. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికిన ఓటర్లకు తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జన సమితి నాయకులకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ అడిగ్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, రామ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, పులిపాటి సుధాకర్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య నగర కార్యదర్శి పున్ రెడ్డి జైపాల్ రెడ్డి, నాయకులు బొల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జేఏసి ప్రత్యేక స్వాగతం-చైర్మన్ గోల్కొండ సతీష్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేద ప్రజలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకంతోపాటు ప్రభుత్వ భూముల రక్షణ,ప్రైవేట్ భూముల హక్కుదారుల హక్కులను కాపాడుతూ ప్రభుత్వ,ప్రజలమధ్యలో అద్భుతమైన పాలన జరిగేలా ఉండేందుకుగాను గ్రామ పరిపాలన ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ప్రవేశపెట్టిన గ్రామ రెవెన్యూ వ్యవస్థను మరలా పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర విలేజీ రెవెన్యూ ఆఫీసర్స్ జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్ కోరారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో గోల్కొండ సతీష్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. ప్రభుత్వం వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దు చేసి, వి.ఆర్.ఓ.లను ఇతర శాఖల్లోకి బలవంతంగా పంపించిందని, ఈ నిర్ణయం వెనుక సి.ఎం. కె.సి.ఆర్.కు మరో ఉద్దేశ్యం ఉండడంవల్లనే, వి.ఆర్.ఓ. వ్యవస్థను అవినీతిమయంగా చూయించి, కావాలనే వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దుచేసి, తమ పట్బంగడుపుకుందని ఆయన ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ భర్తీలు లేక నిరుద్యోగులు రోడ్డు



పాలుఅయ్యారని,కలెక్టర్ల వ్యవస్థను గుప్పెట్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా పాలనను కొనసాగించారన,ఇ ఆనేక అక్రమాలకు పాల్పడిన పాలనను ప్రజలు గుర్తించి,నేడు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి సరియైన సమయంలో గొప్ప నిర్ణయాన్ని తీసుకుని తగిన తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. సి.ఎం. కె.సి.ఆర్. గ్రామ పరిపాలనను అంతంచేసి,ప్రభుత్వ ఉద్యోగులమధ్య ప్రజలమధ్య దూరాన్ని పెంచారని,ధరణివల్ల పేద ప్రజలకు చెందిన భూములన్ని చేజారిపోయావని, భూకబ్జా దారుల గుప్పెట్లో ఆనేక భూములు ఉన్నాయని, రెవెన్యూ శాఖను సి.ఎం. తనవద్దే ఉంచుకుని ఒక సిసిఎల్ఏ పోస్టును నియమించకుండా సి.సి.ఎల్.ఏ. కార్యాల యాన్ని నిర్మించకుండా కాలయాపన చేశారని ఆయన చెప్పారు. టి.ఆర్.ఎస్.,బిఆర్ఎస్ పార్టీ ఏన్నికల ప్రచారంలో పలు మార్లు వి.ఆర్.ఓ. లను,ఆర్.ఐ .లను, ఏమ్మార్వోలను తిట్టడం ప్రజలు గుర్తించి బి.ఆర్.ఎస్.కు తగిన గుణపాఠం నేర్పారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరి జనరల్ హరాలే సుధాకర్, అడిషనల్ సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ ప్రతిభ, కో-చైర్మన్ రవి నాయక్,వైస్ చైర్మన్ రవీందర్, కృష్ణా గౌడ్,మౌలాపా. శంకర్‌లు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌వద్ద విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కురాకుల కృష్ణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపట్ల కార్వాన్ నియోజకవర్గం “ఏ”బ్లాకు అధ్యక్షులు కురాకుల కృష్ణ, “బి” బ్లాకు అధ్యక్షులు చంటిబాబుల ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ భవన్ ప్రాంగణంవద్ద కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 10ఏళ్ళపాటు నియంతలా పాలించిన సి.ఎం.కె.సి.ఆర్.కు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం నేర్పి,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని,రాష్ట్రంలో అవినీతి,లంచగొండి, నియంత,కుటుంబ పాలనకు రాష్ట్ర ప్రజలే ఏకమై సి.ఎం. కె.సి.ఆర్.కు చుక్కలు చూపించి, కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని వారు చెప్పారు. రాష్ట్ర ప్రజలు బి.ఆర్.ఎస్.,బి.జె.పి. పార్టీలు లోపాయికారిగా ఉంటూ ప్రజలను మోసం చేసేందుకు చూశారని,అందుకే రాష్ట్ర ప్రజలే ఈ రెండు పార్టీలకు తగిన గుణపాఠం నేర్పి,కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అప్పగించారని,కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టినందుకు రాష్ట్ర ప్రజలందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ ఉపాధ్యక్షులు పరమానందం,ప్రధాన కార్యదర్శి ముంగి రఘుపాల్‌రెడ్డి,ఆకుల చంద్రశేఖర్,



మహిళా ఏ బ్లాకు అధ్యక్షురాలు వనజా,బి బ్లాకు అధ్యక్షురాలు షకీలాతోపాటు డివిజన్ అధ్యక్షులు రాంకుమార్,ప్రేమ్‌కిశోర్, గజ్రే కిషన్,హబీబ్, కీర్తి, రాకేష్, గోవర్ధన్‌రెడ్డి,నర్సింహారెడ్డి, వంశీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యేగా ఎన్నికైన కౌసర్‌మోహియుద్దీన్‌కు ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అందజేసిన రిటర్నింగ్ అధికారి కొమురయ్య




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా మూడోసారి ఏన్నికైన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ హ్యాట్రిక్ రికార్డును సాధించారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్వాన్ నియోజకవర్గం డి.ఆర్.సి. కేంద్రంలో జరిగిన ఏన్నికల కౌంటింగ్ కేంద్రంలో ప్రత్యేకంగా కార్వాన్ నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధికారి కొమురయ్య,ఓట్ల లేక్కింపు పూర్తి అయిన తర్వాత కార్వాన్ విజేతగా మజ్లీస్ పార్టీ అభ్యర్థి కౌసర్‌మోహియుద్దీన్‌కు ఏన్నిక గెలుపు ధృవీకరణ పత్రాన్ని ప్రత్యేకంగా అందజేశారు. అనంతరం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మాట్లాడుతూ తనను మూడోసారికూడ కార్వాన్ ఏమ్మెల్యేగా గెలిపించినందుకు తాను కార్వాన్ నియోజకవర్గం ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని ఆయన చెప్పారు. తన గెలుపుకు అన్ని విధాలుగా ఎంతో కృషి చేసిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తెలిపారు.

## గోషామహల్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన టి. రాజాసింగ్‌ను సత్కరించిన రిధేష్ జాగిర్దార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యేగా మూడోసారి విజయం సాధించి,హ్యాట్రిక్ రికార్డును సాధించిన టి. రాజాసింగ్‌ను ఆదివారం ప్రత్యేకంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్ కల్సి ఆయనను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. రాజాసింగ్ గెలుపు హిందూత్వానికి నాందీఅని,గోషామహల్ నియోజకవర్గం ప్రజలు ఆయనను మూడోసారి గెలిపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలిపిన టిజిఓ రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీని సాధించిన నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణలు ఆదివారం ప్రత్యేకంగా నూతనంగా ఏర్పాటు అవుతున్న కొత్త ప్రభుత్వానికి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. నూతన ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలోకి పురోభివృద్దిని సాధించాలని వారు ఆకాంక్షించారు. నూతన ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన వారిలో టి.జి.ఓ. నాయకులు ఎస్. సహదేవ్,రవీందర్‌కుమార్, గండూరి వేంకటేశ్వర్లు, ఎం.బి. కృష్ణా యాదవ్,బి. వెంకటయ్య,టి. లక్ష్మణ్ గౌడ్,కృష్ణామూర్తి తదితర నాయకులు ఉన్నారు.

ముషీరాబాద్‌లో ప్రతి రౌండ్‌లో బీఆర్ఎస్ ఆధిక్యం సాధించిందని, ఈ గెలుపును ఇచ్చిన నియోజకవర్గ ఓటర్లకు బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహా కృతజ్ఞతలు తెలిపారు.తాము చేసిన ప్రజాసంక్షేమాలే తమను గెలిపించాయని అన్నారు.గొప్ప మెజారిటీని కూడా ప్రజలు ఇవ్వడం విశేషమన్నారు.తమపై నమ్మకంతో ఓటువేసి గెలిపించినప్రజల సంక్షేమానికి పునరంకితమవుతామని ముఠాజయసింహ అన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**





ముషీరాబాద్ లో 37797 వేల మెజారిటి తో గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ కు 37410 బిజెపి అభ్యర్థి పూస రాజు కు 35443 ఓట్లు వచ్చాయి. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## గెలిచిన డాక్టర్ ఎమ్మెల్యే అభ్యర్థులకు అభినందనలు
### టి.జూడా రాష్ట్ర అడ్వైజర్ డాక్టర్ రాజీవ్ నాయక్

హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 15 మంది డాక్టర్ అభ్యర్థులను మునుపెన్నడు లేని విధంగా ప్రజలు గెలిపించడం శుభపరిణామమని టి.జుడా అడ్వైజర్, పల్మనాలజి ఎండి , డాక్టర్ రాజీవ్ నాయక్ అన్నారు.ఈమేరకు ఆదివారం మాట్లాడు తూ... గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందివచ్చిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోనవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం భాగస్వాములు అవుతూ సరికొత్త పాలనకు మార్గదర్శకం చేయాలని ఆశిస్తున్నామని పేర్కోన్నారు.మనందరికి తెలిసిన విధంగా ప్రపంచంలోనే కష్టతరమైనది వైద్య విద్య . ఎంతో కష్టపడి చదివితే కాని డాక్టర్ కాలేని మనం అందరికి విలువైన ఆరోగ్యాన్ని అందించడం కొసం అహర్నిషలు పాటుపడుతుంటామని అన్నారు.అటువంటి వైద్యరంగం నుండి ప్రజా ప్రతినిధిగా మారిన మీరు మరింత బాధ్యతాయుతంగా సమాజంలో నడుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.





ముషీరాబాద్ నియోజక వర్గం బీ ఆర్ ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ ఎమ్మెల్యే గా గెలిచినట్లు గా అధికారులు ఇచ్చిన సర్టిఫికేట్ తో ముఠా గోపాల్ ఇలా సందడి చేశారు/ **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నమ్ముకున్న నాయకులతోనే కొంప మునిగిందా...!

## గెలుపు ఓటములపై అభ్యర్థులలో మొదలైన అంతర్మథనం

తూప్రాన్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ ను లక్ష మెజారిటీతో గెలిపిస్తామని గొప్పగా శపథం చేసిన లీడర్లు అందుకోసం సరిగ్గా కృషి చేయకపోవడం, నియోజక వర్గంలో అనుకున్నంత అభివృద్ధి చేసినా కోట్లల్లో డబ్బుఖర్చుపెట్టినా గతంలో కన్నా మెజారిటీ తగ్గటంపై బీఆర్ ఎస్ పార్టీ అగ్ర నేతల్లో అంతర్మథనం ఏర్పడింది. అదేవిధంగా బీజేపి నాయకులపై నమ్మకంతో ఎన్నికల్లో భారీగా ఖర్చు పెట్టిన ఆ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ సైతం ఓడిపోవడం పై అపుడే సమీక్షిం చుకోవడం మొదలైంది. ఇదంతా స్థానికంగా ఎన్నికల ప్రచారాల బాధ్యతను తీసుకున్న నాయకులు సరిగ్గా పనిచేసి ఆశించిన ఓట్లను రాబట్టలేక పోయారనే భావన కలుగుతోంది. తమ అభ్యర్థిని గెలిపించి స్థానికంగా తమ పట్టును, పలుకుబడిని పెంచుకోవాలనే ఆలోచన మరిచి ఫక్తు దోచుకో...దాచుకో తరహాలో పనిచేయడం వల్లనే కేసీఆర్ కు మెజారిటీ తగ్గడం, ఈటెల ఓటమిని చవి చూడడం జరిగినట్లు జనాల్లో, పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల ప్రచారం పేరుతో నాయకుల చేతి వాటం, ఎన్నికల సమయం లీడర్లకు దోచుకోవడానికి బాగా కలిసొచ్చింది. నమ్మితిరా సిద్ధా...అన్న చందంగా ఎన్నికల ప్రచారాలకు ఖర్చుచేయడానికి ఓటర్లకు పంచడానికి ప్రధాన పార్టీల అభ్యర్థులు పంపిన డబ్బుల్లో ఇదే మంచి అవకాశంగా చేతివాటం ప్రదర్శించారు. తప్పుడు లెక్కలు చూపించి పెద్ద మొత్తంలో దోచుకో, దాచుకో తరహాలో డబ్బులను వెనకేసు కున్నట్లు విమర్శ లోస్తున్నాయి. ఎన్నికల ర్యాలీలకు, రోడ్ షోలకు, సభలకు జనాలను తరలించడానికి వాహనాల ఖర్చులకు, జనాలకు కూలీ డబ్బులు ఇవ్వడానికి అభ్యర్థులు స్థానిక నాయకులకు లక్షల్లో డబ్బులు పంపించారు. బూత్ కమిటీల వారీగా డబ్బులు అందించారు. అయితే నాయకులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయ చేయకుండా తప్పుడు లెక్కలు చూపించి చేతి వాటం ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారానికి,సభలకు కూలీలకు 500 లెక్కన డబ్బులు పంపితే నాయకులు 200 నుంచి 300 రూపాయల ను చెల్లించారని మిగతా డబ్బులు వెనకేసు కున్నారనే ఆరోపణలు వస్తున్నాయి . పోలింగ్ సందర్భంగా ఓటర్లకు 500 నుంచి 2వేల వరకు లెక్కగట్టి డబ్బులు పంపితే క్షేత్ర స్థాయిలో సరిగ్గా డబ్బుల పంపిణీ జరగక పలు గ్రామాల్లో గొడవలు జరిగాయి. ఓట్లు వేసే రోజు లీడర్లను డబ్బుల విషయంలో నిలదీశారు.కొందరికే డబ్బులు అందాయని, డబ్బులు ఇస్తేనే ఓట్లు వేస్తామని చాలా చోట్ల ఓటర్లు మొండికేసిన ఘటనలు జరిగాయి. మండలాల్లో ఎన్నికల ప్రచారాలకు నాయకత్వం వహించిన నాయకులు అభ్యర్థులు పంపించిన డబ్బులను గ్రామాల్లో సరిగ్గా పంచకపోవడంతో నాయకుల మధ్యన కూడా గొడవలు జరిగాయి.మీడియాకు ఇచ్చిన ఫండ్ లోనూ కొందరు పెద్ద మనుషులు చేతివాటంతో కక్కుర్తినీ ప్రదర్శించారు.మరో వైపు మీడియా ప్రతినిధుల ముసుగులో కొందరు మీడియా లీడర్లు విలేకరులను ఏబీ సీడీలుగా వర్గీకరించి మరీ డబ్బులు వెనకేసుకున్నారు. కొందరు అభ్యర్థుల దగ్గరకు వెళ్లి అందరి పేర్లు చెప్పి డబ్బులు తెచ్చుకొని ఎవరికీ ఇవ్వకుండా జేబుల్లో వేసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో చాలా చోట్ల జరిగాయి. ఈ విషయాలు ప్రధాన పార్టీల అభ్యర్థుల దృష్టికి వెళ్లాయి.మండలాల్లో ఎన్నికల ప్రచార భాధ్యతలను తీసుకున్న ఇంచార్జీల ను డబ్బులు నొక్కేయడంపై నిలదీశారు. వారిని డబ్బుల పంపిణీ భాధ్యతల నుంచి పక్కకు తప్పించిన సంఘటనలు జరిగాయి. చేసిన ఖర్చుల కు, ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే అభ్యర్థులకు ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడ దో అనే పరిస్థితి నెలకొంది. తలనొప్పిగా మారింది. ఎన్నికల సమయంలో ఇదే అదనుగా కొందరు పెద్ద లీడర్లు లక్షల్లో డబ్బులు వెనకేసు కున్నట్లు, ఇందులో జనాలను, కింది స్థాయి నాయకులనే కాదు, స్థానిక మీడియా పేరుతో ఇచ్చిన ఫండును కూడా నొక్కేయడానికి వెనకడుగు వేయలేదనేదనీ బహిరంగంగా విమర్శలున్నాయి.ఓటర్లకు పంపిణీ చేయడానికి పంపిన మద్యం కాటన్లను కూడా సరిగ్గా పెంచకుండా నొక్కేసి తమ కక్కుర్తిని చూపించుకున్నారు. ఈ వ్యవహారం అభ్యర్థుల గెలుపు ఓటములు,మెజారిటీ ఓట్ల పై తీవ్ర ప్రభావం చూపించాయనే చెప్పవచ్చు అవకాశాలు కనిపిస్తున్నాయి. అభ్యర్థులు గెలుపు ఓటములపై మదన పడుతుండగా అంతర్ ఇది ఇలా ఉండగా గల్లీ లీడర్లు మాత్రం దోచుకొని కూడబెట్టుకున్న డబ్బులతో కొందరు లీడర్లు కూతురు పెండ్లిల్లు, కార్ల కొనుగోళ్లు, ఇండ్ల కొనుగోళ్లు, భూములు, ప్లాట్ల కోనుగోల్లు చేస్తున్నారని బహిరంగంగా విమర్శలున్నాయి.

# ఓటు హక్కును వినియోగించుకున్న

## ఉచిత న్యాయ సేవ సంస్థ మెంబర్

కల్హేర్ మేజర్ న్యూస్ :. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలంలోని జుల్లతండా లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న చిప్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సంగారెడ్డి డిస్ట్రిక్ట్ కోర్ట్ ఉచిత న్యాయ సేవ సంస్థ దేవిదాస్ రాథోడ్ ఎల్ ఎల్ ఎమ్ తన ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్ లో చీకటిని గమనించి కిటికీలు తెరిచి వెలుగు వచ్చేలా చూడాలని వృద్ధులకు ఇబ్బంది అవుతుందని పోలింగ్ బూతులోని ఎన్నికల అధికారులకు సూచించారు సూచన మేరకు కిటికీలు తెరిచి సహకరించిన సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు

# కౌడిపల్లి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, నర్సాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందగా ఆదివారం నాడు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా సునీత రెడ్డి కౌడిపల్లికి వచ్చిన సందర్భంలో కార్యకర్తలు ఆమెను కౌడిపల్లి బస్టాండ్ సమీపంలోని చౌరస్తాలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా శ్రమించి సునీత రెడ్డి గెలుపుకు ప్రయత్నించినటువంటి ప్రతి కార్యకర్తకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన తునికి నల్ల పోచమ్మ ఆలయం



కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం నాడు భక్తులతో కిటకిటలాడింది ఉదయం నుండే మండల పరిసర మండలాలతో పాటు మహానగరం నుండి భక్తులు అధిక సంఖ్యలో తునికి నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు తునికి నల్ల పోచమ్మ ఆలయ ఏవో మోహన్ రెడ్డి చైర్మన్ గోపాల్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప చేత అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన నిర్వహించిన పిదప భక్తులకు దర్శనాల నిమిత్తం అనుమతించారు. కోరిన కోరికలను తీర్చి కొంగు భాగంగా వెలిసిన తొలి నల్ల పోచమ్మ ఆలయంలో భక్తులు తమ మొక్కులను బోనాల జంతుబలి రూపాలలో తీర్చుకున్నారు భక్తులు అమ్మవారికి శివసత్తుల పూనకాల నడుమ బోనాలను ఆలయం చుట్టూ ఊరేగించి అమ్మవారి ఎదుట బోనం నైవేద్యాన్ని సమర్పించారు అలాగే అమ్మవారికి జంతుబలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు ఆలయం వద్దకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది తగు చర్యలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ ధర్మాదాయ దేవాలయ జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతారం విఠలేశ్వర ఆలయంలో దామోదర రాజనర్సింహ పూజలు



మునిపల్లి : మునిపల్లి మండలం అంతారం జీవన్ముక్త విఠలేశ్వర ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే ఆదివారం నాడు వెలువడిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ 28వేల 329 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అంతారం జీవన్ముక్త విఠలేశ్వరయ ఆలయాన్ని సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అంతకుముందు బుదేరా చౌరస్తా నుంచి అంతారం గ్రామం వరకు టపాసులు పేల్చుతూ ... జై సిడిఆర్.. జై జై.. సిడిఆర్.. అంటూ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆయన వెంట దామోదర్ సతీమణి పద్మిణి , కూతురు త్రిష దామోదర్, మాజీ ఎంపీపీలు రాంరెడ్డి , రాజేశ్వర్ రావు, మాజీ జడ్పిటిసిలు అసద్ పటేల్, అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్, ఎంపిటిసి పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, మాజీ ఎంపిటిసి మనోహర్, మాజీ కోఆప్షన్ మెంబర్ రహీం, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అందోలు దామోదర్‌దే

## -28193 ఓట్ల మెజారిటీతో గెలుపు

అందోల్ మేజర్ న్యూస్ : అందోలు అసెంబ్లీకి జరిగిన ఎన్నికలకు సంబంధించి ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన దామోదర రాజనర్సింహ 28193 ఓట్ల మెజార్టీతో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్రాంతి కిరణ్‌పై గెలుపొందారు. పోలింగ్‌నకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రుద్రారంలోని గీతం యూనివర్సిటీ లో ఆదివారం నాడు నిర్వహించిన కౌంటింగ్‌లో 18 టెబుల్లో 21 రౌండ్ల లెక్కింపు జరిపారు. నియోజకవర్గంలో 249248 ఓటర్లు ఉండగా, వీరిలో 211364 మంది ఓటర్లుతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 114147 ఓట్లను దామోదర కు రాగా, క్రాంతికిరణ్ కు 85954 ఓట్లు, బీజేపీ అభ్యర్థి బాబుమోహన్ కు 5524 ఓట్లు, బిఎస్ పీ అభ్యర్థి ముప్పారం ప్రకాశంకు 762 ఓట్లను సాధించారు. పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ హవా కొనసాగింది. 1455 ఓట్లు పోలవ్వగా కాంగ్రెస్ కు 1043, బీఆర్ ఎస్ కు 277, బీజేపీ కి 62, బిఎస్పీ కి 5 ఓట్లు వచ్చాయి. ఆందోల్ ఎమ్మెల్యేగా దామోదర రాజనర్సింహ గెలుపొందడంతో కుటుంబ సభ్యులతో కలిసి కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే నియామక పత్రాన్నిజిల్లా కలెక్టర్ శరత్ ఆయనకు అందజేశారు. దామోదర్ విజయం సాధించినట్లు తెలుసుకొని వందలాదిగా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కౌంటింగ్ కేంద్ర వద్దకు తరలివచ్చి పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. 21 సీడీఆర్ జిందాబాద్, కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేసారు. అనంతరం దామోదర్ కుటుంబ సభ్యులతో కలిసి మునిపల్లి మండలం అంతారంలోని విఠలేశ్వర దేవాలయానికి చేరుకొని మొక్కును తీర్చుకున్నారు. నాల్గవ సారి ఎమ్మెల్యేగా దామోదర్ రాజనర్సింహ మరణానంతరం 1989 లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన దామోదర్ రాజనర్సింహ టిడిపి అభ్యర్థి మాల్యల రాజయ్య పై 3014 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆతర్వాత 1994, 1998, 1999 వరుసగా మూడు ఓటమి చెందారు. 2004 లో 24846 ఓట్ల మెజార్టీతో, 2009లో 2906 ఓట్ల మెజార్టీతో బాబుమోహన్ పై దామోదర్ విజయాన్ని సాధించారు. 2014, 2018 ఎన్నికల్లో ఓటమి చెందగా, 2023లో భారీ మెజారిటీతో గెలుపొందారు.